ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# శేషేంద్ర శర్మ కవిత్వం - సామాజిక సిద్ధాంతాలు

రత్నాకరం వి.హెచ్.ఎల్. రాజు
తెలుగు ఉపాధ్యాయులు,పెదకూరపాడు ఉన్నత పాఠశాల,పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
చరవాణి : 7013749561

Received: 25/05/2026
Article Accepted: 22/06/2026
Published Online: 24/06/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.2.199

**పరిచయం**

తెలుగు కవితకు ఒక సమగ్ర పరిణామ స్వరూపం గుంటూరు శేషేంద్ర శర్మ. ముఖ్యంగా 20వ శతాబ్దం కవితా పరిణామాలు ప్రపంచ ప్రజల సుఖదుఃఖాలు కష్టనష్టాలు, శేషేంద్ర కావ్య జగత్తుకు పంచభూతాలు, అనంత కాల ప్రవాహంలో ఆయన కావ్యాలు చిరకాలం నిలిచి ఉంటాయి. కవుల అవిరళ కృషి మానవత్వాన్ని నిలబెడుతూ వచ్చింది. ఏ తరానికి ఆ తరం కొత్త కవుల్ని కొత్త భాషని కొత్త విలువల్ని ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుంటుంది. కవి గొంతు ఒక శాశ్వత నైతిక శంఖారావం. విశిష్టంగా చెప్పబడిన మాటే కవిత్వం కాగలదు. ఆ మాటకి మనిషిని మార్చే శక్తి ఉండగలదనేది అక్షరసత్యం. దీనిని ఈ తరం కవులు పాటిస్తే కవిత్వానికి మంచి రోజులు వస్తాయి.

యువ కవుల కవితా సృష్టిని శేషేంద్ర అభినందిస్తూనే కవితను సంక్షిప్త రూపంలో బంధించడం ఇంకా నేర్చుకోవాలని గురూపదేశం చేస్తారు. కావ్య భాష ఆకర్షణీయంగా ఉండాలని, గ్రాంధిక భాష వాడితే ఎన్ని అలంకారాలున్నా పాఠకుడికి అవరోధం అవుతుంది. కనుక వర్తమాన భాష నుండే కవిత్వ భాషను తీసుకోవాలని శేషేంద్ర సూచిస్తారు. శేషేంద్ర ఆధునిక ఉద్యమాలను అక్కున చేర్చుకున్నా పూర్వకావ్యాలను, అలంకార శాస్త్రాలను, చంధస్సును తిరస్కరించరు. పైగా వీరికి వాటి పట్ల అచంచలమైన గౌరవం వుంది. ఇవన్నీ బూజు పట్టిన పుస్తకాలని వాటిని తగలెయ్యాలనే వాదనలను నిర్దాక్షిణ్యంగా ఖండిస్తారు. ఆధునిక కవితైనా ప్రాచీన నేపథ్యం అత్యవసరమని మీరు సూత్రీకరిస్తారు. దళిత, స్త్రీ వాద కవిత్వాలను ఆయన అంగీకరించారు. సామ్యవాదం శేషేంద్ర సారస్వత సిద్ధాంతం.

శేషేంద్రను కవిగా నిలబెట్టేనది వచన కవిత్వం మాత్రమే. వచన కవిత్వానికి శిల్పం అనే కొత్త అందాలు తెచ్చింది శేషేంద్ర అని చెప్పాలి. ప్రతీకలు, పద చిత్రాలు, వాక్య నిర్మాణ రీతుల్లో వైవిధ్యం, అభివ్యక్తిలో

వింత పోకడలు శేషేంద్ర ద్వారా వ్యాప్తి చెందాయి. శేషేంద్ర దృష్టిలో కవిత్వం ఎప్పుడు సూటిగా వస్తువును సూచించకూడదు. కవి చెప్పే భావచిత్రాల ద్వారా, శబ్ద చిత్రాల ద్వారా, ప్రతీకల ద్వారా, మార్మిక భాష ద్వారా కావ్యవ్యస్థను దర్శించగలగాలి కానీ నగ్నంగా కాదు. ఈ సిద్ధాంతం మీదనే వారి వచన కవిత అంతా సాగింది.

శేషేంద్ర సాహిత్య ప్రస్థానం ప్రధానమైన మలుపు తిరిగింది "మండే సూర్యుడు" కవితా సంపుటితో వర్గ చైతన్యం, కళాత్మక అభివ్యక్తి ప్రతిబింబించిన ఈ కావ్యానికి మండే సూర్యుడు అనే పేరు సార్థకమయింది. "నా దేశం నా ప్రజలు" "గొరిల్లా"లతో శేషేంద్ర అభ్యుదయ విప్లవ భావాలు బాగా ఉన్నాయి. శేషంద్ర సామాజిక చైతన్యమే ప్రధానంగా కవితా ప్రస్థానం చేశాడని తెలుస్తుంది. స్వభావత శేషేంద్ర మార్క్సిస్ట్ పీడకుల దౌర్జన్యాన్ని కవితా యుద్ధంతో ఆయన వలె ఖండించిన వాళ్ళు అరుదు. కాలం యొక్క మర్మం తెలుసును. అన్నింటికీ మించి ఈ కవిది కరుణ గల గుండె తెలుగు కావ్యానికి జాతీయ స్థాయి కలిగించిన కావ్యం "నా దేశం నా ప్రజలు" అని ముదిగొండ వీరభద్రయ్య ఈ కావ్యాన్ని విప్లవ కావ్యం గా విశ్లేషిస్తూ చిన్న విమర్శనా గ్రంథం రాశారు. "నేనెప్పుడూ గొంతెత్తినా నా కోసం కాదు ఇది కోట్ల మంది కోసము కాదు యాభై కోట్ల మంది కోసం గొంతెత్తుతాను. నేను పడుతున్న నా బాధలే నా దేశమంతటా పడుతుంది" నా మానవజాతి అంతా పడుతుంది. అనడంలో శేషాంద్రతత్వం చూడవచ్చు. శేషేంద్ర అభ్యుదయ విప్లవ శ్రామిక సామాజిక దృక్పథానికి ఈ పంక్తులు సాక్ష్యాలు.

"ఎక్కడ తిండిలేని పసివాడు దూడను మేతకు తీసుకొని పోతున్నాడో, ఎక్కడ పసితనం కూడా బతకడానికి పనిచేయాలో అక్కడ నా కాళ్లు నిజంగా తెగిపోయాయి. నా చేతులు నిజంగా రాలిపోయాయి, నా నాలిక నిజంగా ఊడిపోయింది అని తెలిపాడు. "ఉదయించే సూర్యున్ని ఊడ బీకి పశ్చిమాద్రికి విసిరేస్తున్నారు. ప్రతి ఉషస్సు రక్తం వానికి చేరుకుంటుంది. కానీ నా ప్రజలు చేతులు ముడుచుకొని కూర్చుని ఉన్నారు. వీరులు తుఫానులు ఊదుతున్నారు. పాత లోకాన్ని భస్మం చేస్తున్నారు. కొత్త లోకాలు సృష్టిస్తున్నారు. కర్మాగారపు కొలిమిలో నీ చిన్న కన్నీటి బిందువులు ఏ సముద్రం గర్జిస్తూ ఉందో నాకు తెలుసు. అందుకే నేను చెట్లతో మొరపెట్టుకుంటున్నాను. ఆకులు కాదు తుపాకులు కాయండని మీరు పలక పుస్తకాలు పట్టుకొని పోతుంటే బాబు మీరు సిలువలు మోస్తున్న బాల క్రైస్తుల్లా కనిపిస్తున్నారు. మన ఉషస్సును పాతిపెట్టి మన దేశంలో మనల్ని బానిసలు చేసిన వాళ్లును తరిమి ప్రాణవాయువులు పీలుద్దాం పదండి" నా దేశం నా ప్రజలు కావ్యం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ప్రజలకు కవులకు సందేశం ఇస్తుంది. చైతన్యవంతులు చేస్తుంది. కతలే కాకుండా వస్తువుతో కవిత్వాన్ని విస్తరింప చేయటం ఒక విశేషం. ఆధునిక సమాజంలో అన్ని వాష్పాల్సింది చిత్రిస్తూ మానవతావాదం బోధించడం విప్లవాన్ని ఆశించడం మరో విశేషం. వచన కవిత్వానికి మరొక కుష్టి వంతమైన కావ్యం ఇది. నేను సంతరించుకున్న కాష్మోరాన్ని నాణేలుక మలచి లోకపు బజారులో ఇవ్వలేను. నా అడుక్కి పోత నా చెవుల్లో తూరి నా గుండెల్లోకి దిగుతా నా కన్నుల్లో దూరిన ఆత్మలోకి దూకుతం ఎన్ని జిహ్వలు ఎన్ని యుగాలు ఎన్ని దేశాలు తొక్కుతూ వచ్చాను. ఇవాళ నన్ను మా ఊరి వాడు అంటున్న ఈ గ్రామానికి నాకు తెలియదు. ఈ పంతులు అనుభూతి కంటే స్మృతి బలీయమన్న శేషేంద్ర దర్శనమిస్తాడు. వ్యక్తి తాను తన జీవితంలో స్వయంకృషితో అర్జించిన విజ్ఞానం జాగృతి చైతన్య ఆత్మకమైంది. ప్రాంతాలలో నిమాత్న మార్గాలను మానవతాత్మ చేసిన ప్రస్థాన ఫలితాలు స్మృతులుగా వాసనలుగా సంక్రమిస్తాయి. అవి సుప్త చైతన్యాత్మకమైనవి ఆ స్మృతులను వాసనలను అంతర్ముకుఖుడైన కవితా మార్గంలో వెలికి తేవటానికి కవిచేసిన ప్రయత్నమే నీరై పారిపోయింది కావ్యం అని పెన్నార్ శ్రీరామకృష్ణ వ్యాఖ్యానించారు. శేషేంద్ర కావ్యాల్లో మరొక విశిష్ట కావ్యం గొరిల్లా. గొరిల్లా చాలా శక్తివంతమైనది. తన శక్తి యుక్తులతో అపాయం నుంచి తప్పించుకోవటానికి శత్రువు నుంచి కాపాడుకోవడానికి భయంకరంగారి చీకింష చేపడుతాయి. ఐకమత్యంతో ఉంటాయి. ఈ కావ్యంలో శేషేంద్ర స్వచ్ఛమైన, పవిత్రమైన హింస అవసరమని దానికి ప్రత్యేకంగా గొరిల్లాను తీసుకున్నారు. అంటే తిరుగుబాటుకి క్రోధానికి చిహ్నం. నమ్మండి మనిషి పాదన్ని తొడలమీద వేసుకుని పొట్టలు చేసే రోజులు వస్తుంది. గొరిల్లా అయి జీవిత దుఃఖాన్ని రాశులు రాశులుగా పోసుకొని అమ్ముతుంది. మన దేశపు బజారులో కానీ భూమిని ఫలాలుగా పంటలుగా మార్చే ప్రవీణత ఉన్నవాడు ధైర్యం కోల్పోనక్కరలేదు. దేవత లోస్తుంటారు దేవతలు పోతుంటారు. ఆకాశంలో మనకన్నదే దేవత మాత్రం మన చేతుల్లో నాగలి మన కండరాల్లో నిద్రించే గొరిల్లా రైతులారా రాజకీయ వర్షం పడుతుంది. మోసపోయి మీ విత్తనాలు చల్లకండి. ఇంత శక్తివంతమైన గొరిల్లా గురించి హిందీ సాహిత్య విమర్శకులు శ్రీ ధనుంజయ వర్మ ఇలా అన్నారు. అమానుష పుట్రలను దురంతాలకు విరుద్ధంగా గొరిల్లా కొన్న యుద్ధకాంక్ష నజరుల్లో నిరాహారాలతో నిరుడాలో ఎంత పునాది గతము ఎంత విప్లమాత్మకమో అంత పునాది గతము అంత విప్లవాత్మకము రాజకీయ సిద్ధాంతాల ప్రసక్తి లేకుండా కవి అనుభూతులే కవితా వస్తుపైన కావ్యం సముద్రం నా పేరు మనిషిని సముద్రాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం కష్టం ముదిగొండ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

వీరభద్రయ్య దీనిని అభ్యుదయ అనుభూతి కావ్యమన్నారు. ఎలా సాగుతుంది ఈ రచన ఆకాశం అంతా ఉంది మొహం నిండా పులుముకున్న పుట్టెడు నీలిమతో గుప్పెడు చిలిపి మబ్బులతో నెలవంకలో నక్షత్రాల జనాభాతో అది ఒక సౌందర్య సముద్రం గాలి సముద్ర భూములనుంచి మేఘాలను పోగుచేసుకుని పోతుంది. ఈ గాలి సముద్ర స్వప్నాల రాయబారిగాలి సముద్ర హృదయ వ్యాఖ్యాత ఎవడో అర్థం చేసుకుంటాడు. వాడి ఆస్తి హృదయం శేషేంద్ర ఆధునిక మహాభారతం అని 10 పర్వాల బృహత్కార్యం వెలువరించారు. ఇందులో పూర్వకార్యాలు కూడా ఉన్నాయి. అయితే వీటికి ఆ కార్యాల పేర్లు కాకుండా ప్రజా పర్వం, సూర్యపర్వం, ఆత్మీయపర్వం అనే పేర్లు పెట్టారు. అంటే పూర్వం రాయబడినవన్నీ వివిధ రంగాలుగా విలువడ్డాయనీ వాటిని కలిపితే ఏకైక మహాకావ్యం. ఆధునిక మహాభారతం ఆవిర్భవించింది అని శేషేంద్ర చెప్తారు. దీనికి అనుబంధంగా జనవంశం అనే బృహత్కార్యాన్ని ఆరు ఖండాలలో ప్రచురించారు. శేషేంద్ర కవిత్వంలో ప్రతీకలున్నాయి. వాక్యాలయ ఉంది. అలంకారిక ప్రతిభ ఉంది. అపూర్వ భావ చిత్రాలు ఉన్నాయి. ఇంద్రజాల ప్రయోగాలు ఉన్నాయి. అభ్యుదయ విప్లవ కవిత రహస్యాలు ఉన్నాయి. వినూత్న బహిష్కరణకి శేషేంద్ర కవిత మారుపేరు ఒక్క మాటలో కవిత లక్షణాలు సామాజిక సిద్ధాంతాలు కలగలిపి ఉన్నది శేషేంద్ర కవిత్వం.

చెట్టు బుగ్గలు పూరించి రెండు శాఖలలో ఒక పువ్వు పుచ్చుకొని షహనాయి ఊదుతోంది. ఒక రాగం విసిరేసి బుల్ బుల్ తోట తోటనంత తన చిన్న రెక్కల మీద ఎగరేసుకు పోతుంది. నది పొలాల వైపు పరిగెత్తుతుంది. అనర్థులను రక్షిద్దామని చెయ్యి రైతులు వైపు పయనించింది ప్రజా ద్రోహులని శిక్షించుదామని రాత్రి ఒక నక్షత్రాల కోడి రోజూ ఒక బంగారు గుడ్డు పెడుతుంది. తూర్పు దిశ మీద ఓ యుద్ధంలో ఉన్న మానవుడా రేపటి యుద్ధం కోసం నేటి నిద్ర మానుకో నీ యుద్ధం నిర్విరామం నిద్ర అనంతరామం అదే దేశం మీకేమిచ్చింది వంకర టింకరగా వంగే దేశం బానిసత్వం మీద వ్యామోహం. మీరేగా దేశపు జండా ఏమి తెచ్చింది ఐదేళ్లకు ఒకసారి ఓట్లు ఆ మధ్యలో కునికి పాట్లు నేనంత పిడికెడు మట్టే కావచ్చు కానీ కలమెత్తితే నాకు ఒక దేశపు జెండాకు ఉన్న పొగరుంది. సిద్ధాంతాల దృష్ట్యా వివాదాస్పదలు కావచ్చు కానీ వచన కవిత్వంలో అభివృద్ధి శిల్పానికి పట్టం కట్టినారు శర్మ.

ఆధునికాంధ్ర కవితా చరిత్రలో చెరిగిపోని పుట్టుక కలిగి సాక్షాత్కరించిన అభ్యుదయ కవి గుంటూరు శేషేంద్ర శర్మ మంచి కవిత్వానికి భాష్యం చెప్పగలిగిన గొప్ప కవి సమాజాన్ని జీవితాన్ని అనుభూతిని రంగరించి అక్షర సత్యాలుగా పోత పోసిన కవితా శిల్పి శేషేంద్ర ప్రపంచాన్నైనా, జీవితాన్నైనా, పై పైన చూసి మాట్లాడే తత్వం కాదు ఆయనది. కవిత్వంతో సహా దేన్నైనా సరే లోతుల్లోకి వెళ్లి చూడడం

ఆయన నైజం. అంటే లోతుగా చెప్పగలగడం ఆయన కవిత తత్వం సాహితీ జీవితాన్ని ప్రారంభించి ఋతుఘోషపై పక్షులై చేత జోష్ణ అయి మండే సూర్యుడై బహుముకాలుగా విస్తరించిన దేశం నా ప్రజలు అంటూ గొరిల్లా పోరాటం చేసిన గొప్ప చైతన్య మూర్తి శేషేంద్ర.

కవిత్వం ఎట్లా ఉండాలో శేషేంద్ర రాసిన ఆధునిక కావ్య శాస్త్రమైనా కవి సేన మేనిఫెస్టో వివరిస్తుంది. భాషలు దాటి, రాజకీయ సరిహద్దులు దాటి, కొండలు దాటి, సముద్రాలు దాటి ఎక్కడెక్కడ మనిషి ఉన్నాడు అక్కడక్కడంతా పరుగులెత్తి మనస్విత కవితా కవిత్వం ఉండాలని కోరుకుంటాడు. దృశ్యానికి జీవం ఇచ్చే ప్రవాహిని ఏదైతే ఉందో దాన్ని బట్టి ఇచ్చే గ్రహణ కౌశలంతో బంధించబడిన నాలుగు మాటలు కవిత్వం అవుతాయి. కవిత్వం ఎలా ఉండాలో నిర్వహించే ప్రయత్నం రెక్కల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

"అక్షరాల ఇసుకతో కవిత కట్టలేరు
తలపుల సెత్తావుల చిమ్మి మృతు హృదయ
సుమధూళి కావాలి
జీవనం మాధురితో తడపాలి".

ఆర్ధతతో నిండిన మహోదాత్తమైన మానవీయత లేని కవిత్వం నిలబడలేదని అది ఓటు ఇసుకమేటల కూలిపోతుందని హెచ్చరించాడు. నదులు కవులు భూగోళానికి రక్తనాళాలని గుర్తించాడు. అంతటితో ఆగకుండా నా గొంతు నా ప్రజలకు దానం చేశాను. నా జాతి నా భాషకు ప్రాణవాయువు నా దేశం నా శిల్పానికి ఆయువు నేను రక్త ప్రవక్తను అని కవికి ఉండవలసిన సామాజిక బాధ్యతను ప్రకటించాడు. కవిత్వం ఎట్లా ఉండకూడదు చెప్తూ శతాబ్దాల నుంచి రక్తనిష్టమైన అవలక్షణం వాచ్యార్థ ప్రాధాన్యం. కవిత్వం రావాలంటే వాచ్యార్థ ప్రాధాన్యం పోవాలి. లక్షణార్థ వ్యంగ్యార్థ ప్రాదుర్భావం జరగాలి అంటూ ఆధునికుల చందస్సును వదిలిపెట్టిన కవిత్వాన్ని కవిత్వంగా చెప్పలేకపోతున్నారని ఆవేదనను ప్రకటిస్తాడు.

అనేకమంది తెలుగు అభ్యుదయ కవుల లాగే శేషేంద్ర కూడా తన కవిత్వాన్ని ప్రణయంతో పద్యంతో ప్రారంభించాడు. మహాకవి శ్రీశ్రీ కూడా ప్రభవ అనే పద్య రచనతో ప్రారంభించి, తుమ్మీలు పేరడీలు రాశాడు. అలాగే శేషేంద్ర కవిత్వం కూడా ప్రారంభమయ్యే పద్యమువ్వలు ధరించి నృత్యం ప్రారంభించింది. గీతాన్ని కీర్తిస్తూ రాసిన పద్యం గంధం పట్ల అయనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

వైయుక్తిక చైతన్యం నుండి సామాజిక చైతన్య వైపు శేషేంద్ర కవిత్వం అడుగులు వేయటం మంటే సూర్యుడితో ప్రారంభించింది. ప్రజ్వరీలే మానవతా మూర్తికి సంకేతం గా మండే సూర్యుడు దర్శనమిస్తాడు. మనిషి అనుభవం ఆశ ఓటమి కలగలిపిన అభివ్యక్తితో శేషేంద్ర కవిత్వం కవాతు చేయడాన్ని చూడవచ్చు.

నేను చెమట బిందువుని
కండల కొండల్లో ఉదయించే లోక బంధువుని
గుండెలతో నాకు దోస్తీ
నేనుండేది బాధల బస్తీ
సింధువంత చరిత్ర నా పిడికిట్లో వున్నా
చెప్పకుండా మనిషిని చెక్కిన శిల్పిని..

శేషేంద్ర కవిత్వం తన తత్వాన్ని విరాట్ స్వరూపంగా మార్చుకునే దశలో నా దేశం నా ప్రజలు సాక్షాత్కరించింది. కర్షక జీవితాన్ని నెత్తికెత్తుకొని అభ్యుదయ పదం వైపు పరుగులు తీసిన చైతన్య శక్తిగా కవిత్వం మారిపోవడాన్ని గమనించవచ్చు. అంతేకాదు తన కావ్య రచన కేవలం తెలుగు వారికే కాదు దేశానికి అవసరమైతే ప్రపంచానికి అనే లక్ష్యంతో సాగిపోతుంది. పీడిత ప్రజల కష్టాలు రోదనలు వాటిని తొలగించడానికి ప్రయత్నించే వారిలో చైతన్యం కలిగించడానికి ఈ రచన అన్నట్టుగా కనిపిస్తుంది.

**ముగింపు :**

సాంప్రదాయక కవిత్వంలోని భారతీయ సంస్కృతి భావ కవిత్వంలోని సౌందర్యాన్ని వేసిన అభ్యుదయ కవిత్వం లోని సామాజిక చైతన్యం. వచన కవిత్వంలోని ఆక్రోషం విప్లవ కవిత్వంలోని ఆగ్నేయం సమపాళ్లలో మేళవించి జీవచ్ఛమముల పడి ఉన్న తెలుగు కవిత లోకంలో తన కమనీయ కవితామృతాన్ని కురిపిస్తున్న ఆధునిక కవి శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ అని తంగిరాల వారు అనడంలో ఎంతో ఔచిత్యం కనిపిస్తుంది. ఆకలి కవిత్వం రాసినా, ఆవకాయ కవిత్వం రాసినా, పద్యంతో రాసినా, గద్యంతో రాసినా, ఐస్కాంత తత్వం ఉండే కవిత్వమే రాశాడు. ఆయన పద్యం, గేయం, వచనం, పద్య చంపు ప్రక్రియలు ఏ ప్రక్రియలో రాసినా, కవిత్వ రుచి రంగు చిక్కదనం పల్చబడదు అని తెలిపారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

**ఉపయుక్త గ్రంథాలు**

1.నాగయ్య, జి. (1983), తెలుగు సాహిత్య సమీక్ష, నవ్య పరిశోధక ప్రచురణ, తిరుపతి.

2.ద్వానా శాస్త్రి, (2007), తెలుగు సాహిత్య చరిత్ర, ప్రగతి పబ్లిషర్స్, హైదరాబాదు.

3.శ్రీ రామమూర్తి, కొర్లపాటి, (1996) ), తెలుగు సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషర్స్, హైదరాబాదు.

4.ఆరుద్ర, (2005), సమగ్రాంధ్ర సాహిత్యం, తెలుగు అకాడమి, హైదరాబాదు.

5.విజయభారతి బి. (1980), తెలుగు సాహిత్య కోశము, తెలుగు అకాడమి, హైదరాబాదు.